# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

3


## ఇంటికాడ పడుకున్న రోజులే లేవు



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 29(నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు కరెంటు ఎప్పుడత్తదో.. ఎప్పుడు పోతదో తెల్వదు. నీళ్లు లేక పంటలు ఎండిపోయేది. సగం భూమి కూడా పారకం కాకపోయేది. కరెంటు కోసం బాయిల కాడ మొరం కుప్పలు.. పొలం ఒడ్ల మీద పడుకునేటోళ్లం. ఇంటికాడ కంటి నిండ నిద్రపోయిన రోజులే లేవు. కేసీఆర్ అచ్చినంక సంతోషంగా ఉంటన్నం. రైతుకు కావాల్సింది కరెంటు, నీళ్లు. అవి రెండు మంచిగనే ఇస్తండు. రెండు పంటలు పండుతున్నయ్. రైతు బంధు అత్తాంది. రైతులకింకేం కావాలి. మళ్ల కాంగ్రేసోళ్లు అత్తె పాత రోజులే.. అందుకే అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడే బీఆర్ఎస్‌ను కాపాడుకుందాం. సీఎం కేసీఆర్‌తోనే మంచి జరుగుతది.

– అన్నంనేని మహేందర్‌రావు, రైతు (గుడాడ్‌పల్లి, జయశంకర్ భూపాలపల్లి)

# కాపాడినోళ్లనే కాపాడుకుంటం..

- మధ్య పేజీలో



### కాంగ్రెస్ అంటే దళారుల రాజ్యం

**మంచిగైన ఎవుసం పాడైతది.. భూముల విలువ పడిపోతది**

**కరెంటు లేకుంటే అరిగోస పడుతం.. మా బతుకులను మళ్లీ ఆగం చేసుకోం**

**కేసీఆరే కంటికి రెప్ప.. కడుపున వెట్టుకొని కాసుకుంటున్న బీఆర్ఎస్ వెంటే ఉంటం**

**స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు**



*‘కాంగ్రెస్సోళ్లుగాని, బీజేపోళ్లుగాని ఏనాడన్న రైతులను పట్టించుకున్నరా? సాగునీళ్లు, పెట్టుబడి సాయం ఇయ్యాలన్న ఆలోచన చేసిన్రా..? ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, కరెంటన్న ఇచ్చిందా? నీళ్లు లేక భూములన్ని పడావుపడ్డయ్.. రైతులు కూలీలై పనుల్లేక వలసపోయిన్రు.. తెలంగాణ వచ్చినంకనే ఎవుసం బాగుపడ్డది.. భూములన్నీ పచ్చబడ్డయ్.. భూముల విలువ కూడా పెరిగింది. రైతుల మొఖం తెలివైంది. చేతిల నాలుగు పైసలు కనవడుతున్నయ్. ప్రతి ఊళ్లె ఏదోఒక పనిదొరుకుతాంది.. ఇంత మంచిగైనంక మళ్ల కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అంతా ఆగమైతది.. మంచిగ కట్టుకున్న ఇంటిని ఇచ్చగొట్టినట్లయితది. రైతులను.. అన్నివర్గాల ప్రజలను కాపాడుకున్న కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను కాపాడుకుంటం’ అంటున్నారు రైతులు.. వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్‌ను కాదనుకుంటే నోటికాటి బుక్కను నేలపాలు చేసుకున్నట్లేనని స్పష్టం చేస్తున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 29

# పోలింగ్ నేడే

- అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- భూపాలపల్లిలో 317, ములుగులో 303 పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం



భూపాలపల్లిలో పోలింగ్ సామగ్రితో వెళ్తున్న సిబ్బంది

12లో

శాసన సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వంసిద్ధమైంది. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుండగా, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల్లో 620 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భూపాలపల్లిలో 2,73,633 మంది ఓటర్లు ఉండగా 29 సెక్టార్లు, 29 రూట్లు, 101 బస్సులు ఏర్పాటు చేశారు. 1,732 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. ములుగు నియోజకవర్గంలో 2,26,366 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 303 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. రెండు నియోజకవర్గాల్లో ఆదర్శ మహిళా, దివ్యాంగుల, యూత్ పోలింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు.

*- జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)/ ములుగు రూరల్*

# నాటి ప్రకటనకు.. నేటితో ఐదేళ్లు..

4

- 2018 నవంబర్ 30న ములుగు జిల్లాకు హామీ
- అధికారంలోకి రాగానే అమలుకు చర్యలు
- జన్మదిన కానుకగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్
- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అభివృద్ధి ప్రదాత
- ఆసన్నమైన రుణం తీర్చుకునే సందర్భం..



ములుగు జిల్లా కేంద్రం